క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిలుకూరు : మండలంలోని బేతవోలు ఫీడర్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ కె.సైదయ్య శుక్రవారం విలేకరులకు తెలిపారు. బేతవోలు ఫీడర్ పరిధిలోని బేతవోలు, పోలేనిగూడెం గ్రామాల్లో 11 కేవీ విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్నందున ఆయా గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

సౌండ్ సిస్టం బహూకరణ



సౌండ్ సిస్టం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపల సింగారంలో గల ఆర్‌సీఎం ఉన్నత పాఠశాలలో 1997– 98 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు రూ. 30 వేల విలువ గల సౌండ్‌సిస్టంను హెచ్‌ఎం సిస్టర్ కందుల కవితకు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రెక్కల ఆదినారాయణరెడ్డి, నాగిరెడ్డి, రవీందర్‌రెడ్డి, వీరబాబు, కృష్ణ, రాధ, సునీత తదితరులు పాల్గొన్నారు.

పీవీరావుకు నివాళి

హుజూర్‌నగర్ : మాల మహానాడు వ్యవస్థాపకుడు పీవీరావు ఆశయ సాధనకు ఉద్యమించాలని మాల మహానాడు జాతీయ కమిటీ ఉపాధ్యక్షుడు పోతుల జ్ఞానయ్య అన్నారు. శుక్రవారం పీవీ రావు జయంతిని పురస్కరించుకుని హుజూర్‌నగర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి చప్పిడి సావిత్రి, జిల్లా అధ్యక్షుడు రమణ, నాయకులు స్వర్ణ, పద్మ, కోటమ్మ, నరసింహారావు, జయరావు పాల్గొన్నారు.

బూరుగడ్డలో కుంకుమార్చన

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం సహస్రనామ కుంకుమార్చనను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళాశాసనం, సహస్రనామ కుంకుమార్చన, స్వామివార్లకు పంచామృతాభిషేకం, శ్రీగోదాదేవికి ప్రత్యేక పూజలు, అష్టోత్తర శతనామావళి, అలంకరణ, గోపూజ, ఆరగింపు, తీర్థప్రసాద వితరణను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు ముడుంబై హరీష్‌కుమార్‌చార్యులు, మనోహరాచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయానికి మహిళలు కృషిచేయాలి

హుజూర్‌నగర్ : పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి విజయానికి మహిళలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళ అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని ఇందిరా భవన్‌లో నిర్వహించిన పట్టణ మహిళ కాంగ్రెస్ సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని తెలిపారు. సమావేశంలో మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు పాశం కోటమ్మ, బి.విజయ, జక్కుల సుజాత, ఓర్సు లక్ష్మి, కుమారి, పద్మ, రేణుక, జానకి, అమ్మ, నాగమణి, ఆశ, అనిత, పద్మ, చంద్రకళ, స్వర్ణ, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని ప్రచారం



బృందావనపురంలో ప్రచారం చేస్తున్న బండారు నాగమణి, బీజేపీ నాయకులు

నడిగూడెం : నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ బండారు కవిత కోరారు. శుక్రవారం నడిగూడెం మండల పరిధిలోని చాకిరాల, రామాపురం, బృందావనపురం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడారు. బీజేపీ గెలుపుతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు దున్నా సతీష్, బండారు శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

హుజూర్‌నగర్ రూరల్: హుజూర్‌నగర్ మండలంలో తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన గీత కార్మికుడు యరగాని గురవయ్య గురువారం సాయంత్రం తాటి చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు జారి పడ్డాడు. తీవ్రగాయాలు కావడంతో కుటుంబ సభ్యులు 108లో హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం సూర్యాపేటకు తరలించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

కాంగ్రెస్‌లోకి వలసల జోరు

- 'కోదాడ'లో ఒక్కొక్కరుగా బీఆర్‌ఎస్‌ను వీడుతున్న నేతలు
- కొత్తవారి చేరికలపై హస్తం పార్టీలో కొందరి అసంతృప్తి
- జంప్ జిలానీలతో సమస్యలొస్తాయంటున్న పాతక్యాడర్



పార్టీలో చేరుతున్న వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడ: లోక్‌సభ ఎన్నికల పోలింగ్ దగ్గరపడుతున్న తరుణంలో కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలోకి వలసలు జోరందుకున్నాయి. నిన్న మొన్నటి వరకు బీఆర్‌ఎస్ పార్టీలో చక్రం తిప్పిన నేతలు, మాజీ ఎమ్మెల్యేకు ముఖ్య అనుచరులుగా ఉన్నవారు సైతం కాంగ్రెస్‌లో చేరేందుకు క్యూకట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా వచ్చిన వారిని కాదనకుండా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. రెండు రోజులుగా కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు చేరికల కార్యక్రమం సాగుతోంది. గతంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిని పార్టీలోకి చేర్చుకోవడానికి స్థానిక నేతలు, మండల, గ్రామస్థాయి నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ పార్టీ అధిష్టానం సూచన మేరకు వచ్చిన వారందరినీ పార్టీలోకి ఆహ్వానిస్తుండడంతో వలసల జోరు కొనసాగుతోంది.

ఎన్నికల ముందు నుంచే..

కోదాడ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచే బీఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు మొదలయ్యాయి. కోదాడ మున్సిపాలిటీలో 25 మంది బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు ఉండగా ప్రస్తుతం ముగ్గురు మాత్రమే మిగిలారు. నాడు మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావుతో పాటు ఐదుగురు ఎంపీపీలు, ఐదుగురు జెడ్పీటీసీలు, 10 మందికిపైగా మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. తాజాగా బీఆర్‌ఎస్‌కు చెందిన నడిగూడెం మండల మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి, బీఆర్‌ఎస్ అనంతగిరి మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్, కోదాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వెంపటి పద్మ, కౌన్సిలర్లు వంటిపులి రమా, గుండెల సూర్యనారాయణ, కోట మధు, కట్టెబోయిన జ్యోతి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే వివిధ మండలాల నుంచి మాజీ సర్పంచ్‌లు, సింగిల్ విండో చైర్మన్‌లు తమ అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.

పాత నేతల అసంతృప్తి

వారం రోజులుగా జరుగుతున్న చేరికలపై అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న నేతలు మాత్రం అసంతృప్తితో ఉన్నారు. గడిచిన ఐదేళ్లలో మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరులుగా ఉండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టించినవారు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరడంపై పాత క్యాడర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఇలాంటి జంప్ జిలానీల పట్ల పార్టీ నాయకత్వం అప్రమత్తంగా లేకపోతే భవిష్యత్తులో అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని పాత క్యాడర్ అంటోన్నట్లు సమాచారం.

హామీలన్నీ అమలు చేస్తున్న కాంగ్రెస్

- కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి



కోదాడలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడ : ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి కోరారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని వివిధ వార్డుల్లో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, టీడీపీ నాయకులతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్‌కు నల్లగొండ స్థానంలో దేశంలోనే అత్యధిక మెజార్టీ రావడానికి ప్రతిఒక్క నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, వంగవేటి రామారావు, మహబూబ్‌జానీ, కందుల కోటేశ్వరరావు, రామినేని శ్రీనివాసరావు, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలి

అనంతగిరి : నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు గోండ్రియాలలో నిర్వహించిన ప్రచార ర్యాలీలో ఆమె పాల్గొని మాట్లాడారు. బీజేపీ పదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. బీజేపీ కార్యకర్తలు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే మేనిఫెస్టోలో పేర్కొన్న పథకాలను ప్రజలకు అందించిందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, గొరవ అధ్యక్షుడు కొండపల్లి వాసు, వర్కింగ్ ప్రెసిడెంట్ బాణోతు బాబునాయక్, గుర్రం వెంకటరెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, బుర్ర నర్సింహారెడ్డి, బుర్ర ప్రమోద్‌రెడ్డి, జొన్నలగడ్డ శ్రీనివాసరరావు, జెడ్పీటీసీ కొణతం ఉమాశ్రీనివాసరెడ్డి, ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, కృష్ణానాయక్, కొండయ్య పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం



ర్యాలీలో పాల్గొన్న ఆర్డీఓ శ్రీనివాసులు, అధికారులు, సిబ్బంది

హుజూర్‌నగర్ : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో వివిధ శాఖల అధికారులు, ఓటర్లతో కలిసి ఆయన బైక్ ర్యాలీ నిర్వహించి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్క ఓటరు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జునరెడ్డి, సీఐ చరమందరాజు, ఎస్‌ఐ ముత్తయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, వివిధ మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు, పలు శాఖల ఉద్యోగులు, ఓటర్లు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లు చేసిన అభివృద్ధి శూన్యం

- బీజేపీ నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి సైదిరెడ్డి



మాట్లాడుతున్న శానంపూడి సైదిరెడ్డి

అనంతగిరి : రాష్ట్రంలో బీఆర్‌ఎస్, దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమని బీజేపీ నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అమీనాబాద్‌లో బీజేపీ నాయకుడు డాక్టర్ మల్లె బోయిన అంజియాదవ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి సైదిరెడ్డి కాషాయ కండువాలు కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన నాయకులు చిలకమూడి విశ్వేశ్వరరావు, చికలమూడి నవీన్, రవికుమార్, నాగేశ్వరరావుతో పాటు 200 మంది కార్యకర్తలు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



గరిడేపల్లి : ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నేరేడుచర్ల : కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 5, 6, 7, 8వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు, సీపీఐ నేత ధనుంజయనాయుడు, కౌన్సిలర్ రణపంగ నాగయ్య, ఇండియా కూటమి నాయకులు ఆకారపు వెంకటేశ్వర్లు, తాళ్ల సురేష్‌రెడ్డి, పోరెడ్డి లింగారెడ్డి, పాల్వాయి కృష్ణమూర్తి, సైదులు, శ్రీను, రమాదేవి, నటరాజ్, తదితరులు ఉన్నారు.

రఘువీర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ప్రచారం

గరిడేపల్లి : నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండలంలోని పొనుగోడు, సర్వారం, రాయినిగూడెంతో పాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్, పైడిమర్రి రంగనాథ్, కటికం ఆశారమేష్, నర్సిరెడ్డి, రామాంజిగౌడ్, రాములయ్య, ముత్యాలు, సందీప్, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండలంలోని చెన్నారిగూడెం, ఆచార్యులగూడెం, పోలేనిగూడెం తదితర గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, పిండాత్రి హనుమంతరావు, ఎంపీపీ బండ్ల ప్రశాంతికోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషనాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, సీపీఎం నాయకుల ప్రచారం

మునగాల : ఇండియా కూటమి నుంచి బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించాలని శుక్రవారం మునగాల, కొక్కిరేణి, తిమ్మారెడ్డిగూడెం, తాడువాయితో పాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్, సీపీఎం నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, పార్టీ మండల నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఉప్పుల జైపాల్‌రెడ్డి, ఎలక నరేందర్‌రెడ్డి, భీమపంగు శంకర్, కొలిశెట్టి బుచ్చిపాపయ్య, జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, వీరబాబు, సీపీఎం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి పాల్గొన్నారు.


హుజూర్‌నగర్ : నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం హుజూర్‌నగర్‌లోని పలు వార్డుల్లో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, మిత్ర పక్షాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నడిగూడెం : నల్లగొండ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, దేవబత్తిని రమేష్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని రఘునాథపాలెం, చెన్నాయిపాలెం, మఠంపల్లి, బక్కమంతులగూడెం, చౌటపల్లి గ్రామాల్లో రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని శుక్రవారం కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. చెన్నాయిపాలెంలో సీపీఎం మండల కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు ఉపాధి హామీ కూలీలను ఓట్లు అభ్యర్థించారు. మాజీ జెడ్పీటీసీ అరుణాసైదులు, కొండేటి రామిరెడ్డి, లింగయ్యయాదవ్, ఎల్లారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మాళోతు నాగునాయక్, జమీల్, పకీర్ అహ్మద్, నరసింహారావు, ఎంపీటీసీ చెన్నయ్య, చింతల వెంకటనారాయణ, సీపీఎం మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, సీపీఐ మండల నాయకులు అమరారపు పున్నయ్య, లాలియానాయక్, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ బంగారంతో బ్యాంక్‌కు బురిడీ

- రూ.56 లక్షల రుణం పొందిన వ్యక్తి
- బ్యాంకు సిబ్బంది పాత్రపై అనుమానం



రాయినిగూడెం బ్యాంక్ ఆఫ్ బరోడా

గరిడేపల్లి : నకిలీ బంగారంతో రుణం పొంది ఓ వ్యక్తి బ్యాంక్‌ను బురిడీ కొట్టించాడు. బ్యాంకు అధికారులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల వైకుంఠపురం గ్రామానికి చెందిన కేశవరపు రాజేష్ గతంలో గోల్డ్‌షాపులో పనిచేశాడు. 2023 మే నెలలో మండలంలోని రాయినిగూడెం బ్యాంక్ ఆఫ్ బరోడాలో తన పేరు, తన బంధువుల పేరు మీద దాదాపు కేజీన్నర నకిలీ బంగారం కుదవపెట్టి దాదాపు రూ.56లక్షలు రుణం తీసుకున్నాడు. అయితే లోన్ తీసుకొని సంవత్సరం దాటినా చెల్లించలేదు. ఈ క్రమంలో ఇటీవల బ్యాంక్ ఉన్నతాధికారులు ఆడిట్ జరిపారు. ఈ ఆడిట్‌లో రాజేష్ కుదవపెట్టిన బంగారం నకిలీదని తేల్చారు. దీంతో బ్యాంక్ అధికారులు రాజేష్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే బ్యాంకు సిబ్బంది బంగారం తనిఖీ చేయకుండా లోన్ ఎలా ఇచ్చారు అనే ప్రశ్న రేకెత్తుతుండడంతో సిబ్బంది పాత్రపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



మునగాల : ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు



నడిగూడెం : ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న ప్రసాద్

మునగాల : మండలంలోని తాడువాయి గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం కోదాడలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గట్టు వెంకటేశ్వర్లు, తాజా మాజీ ఉపసర్పంచ్ దేశగాని నాగమ్మ, నాయకులు దేశగాని యాదగిరి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మాతంగి బసవయ్య, మండల అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు జిల్లేపల్లి శ్రీనివాస్, నాయకులు సొంపంగు గోపి, జిల్లేపల్లి బాలకృష్ణ, సుధీర్‌రెడ్డి, కారింగుల వీరయ్య, కందుల లింగయ్య, వెంకన్న, కోల వెంకన్న, కందుల లింగయ్య పాల్గొన్నారు.

బరాఖత్‌గూడెం నుంచి..

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన 50 కుటుంబాల వారు బీఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం కోదాడలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ఓరుగంటి రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగుల నాగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు గోదాటి వెంకటయ్య, సింగిల్ విండో డైరెక్టర్ దొంతిరెడ్డి మోహన్‌రెడ్డితో పాటు పలువురు ఎస్టీ కుటుంబాల వారు ఉన్నారు.

తిమ్మారెడ్డిగూడెంలో..

మండలంలోని తిమ్మారెడ్డిగూడెంలో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి ఆరు కుటుంబాల వారు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఎలక నరేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తిమ్మారెడ్డి రాఘవరెడ్డి, ఉపాధ్యక్షుడు గుంజ రామకృష్ణ, మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి బీఆర్‌ఎస్ మాజీ మండల అధ్యక్షుడు

నడిగూడెం : మండలంలోని చెన్నకేశ్వాపురంనకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పాలడుగు ప్రసాద్ శుక్రవారం కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే బృందావనపురంనకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు దాదాపు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బ్రహ్మారెడ్డి



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న గుండా బ్రహ్మారెడ్డి

మఠంపల్లి : మండలంలోని గుండ్లపల్లికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకుడు గుండా బ్రహ్మారెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బ్రహ్మారెడ్డి బీఆర్‌ఎస్ పార్టీని నడిపించడంలో కీలకంగా వ్యవహరించారు. దీంతో ఆ పార్టీ కీలక నేతలు బ్రహ్మారెడ్డిని అనుసరించే అవకాశం ఉన్నట్లు మండలంలో చర్చించుకుంటున్నారు. బ్రహ్మారెడ్డి సతీమణి వెంకటరమణ గుండ్లపల్లి ఎంపీటీసీగా కొనసాగుతున్నారు.

మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

హుజూర్‌నగర్‌రూరల్ : కేంద్రంలో మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ఎండీ నిజాముద్దీన్ అన్నారు. శుక్రవారం మండలంలోని లింగగిరిలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఉపాధి హామీ కూలీలను ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చలమళ్ల రాఘవయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలి



హుజూర్‌నగర్‌లో ప్రచారంలో బీఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి, నాయకులు

హుజూర్‌నగర్ : తెలంగాణ వాణి వినిపించే బీఆర్‌ఎస్ పార్టీని పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించాలని ఎన్నికల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపును కోరుతూ శుక్రవారం హుజూర్‌నగర్‌లో 23, 6వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. దొంగ హామీలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, అటువంటి ప్రభుత్వాన్ని ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. మతోన్మాదాన్ని ప్రోత్సహించే బీజేపీని ఈ దేశం నుంచి పారద్రోలాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బెల్లంకొండ అమర్‌గౌడ్, జక్కుల నాగేశ్వరావు, నగేష్ రాథోడ్, కోల శ్రీనివాస్‌గౌడ్, ములకపల్లి రాంబాబు, నయీమ్, రాము, నాగరాజు, అంజి, రవీందర్, సాయి, నాగమణి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

కోదాడ : పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ నల్గొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని శుక్రవారం కోదాడలో ఆ పార్టీ నాయకుడు నయీం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. షాకీర్, మజహర్, అబ్బు, బకర్, జహీర్, పిట్టల శ్యామ్, ఆరీఫ్, అలీ తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని శుక్రవారం మండల కేంద్రంతో పాటు వల్లాపురం, రత్నవరం గ్రామాల్లో పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు వట్టికూటి చంద్రయ్య, దున్నా సుధాకర్, మాజీ ఎంపీటీసీ కిన్నెర రామనర్సయ్య, బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు అనంతుల మహేష్, నాయకులు నూకపంగు ఈదయ్య, వెంకన్న, వెంకటేశ్వర్లు, ఉపేందర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : నల్గొండ బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు శుక్రవారం చిలుకూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో బీఆర్‌ఎస్ పార్టీ నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని పార్టీ నియోజకవర్గ నాయకుడు షేక్ అలీపాషా ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు గండు సైదులు, యరగాని గోపాలం, వెంకన్న, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

మునగాల : కంచర్ల కృష్ణారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆకుపాములలో ప్రచారంలో నాయకులు వి.రామిరెడ్డి, మునగాలలో ఉడుం కృష్ణ, కందిబండ సత్యనారాయణ పాల్గొన్నారు.

మోతె : పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి అత్యధిక ఓట్లు వేసి మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని విభళాపురం, రాఘవాపురం ఎక్స్ రోడ్డు గ్రామాల్లో శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ప్రచారం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు శీలం సైదులు, నాయకులు ఆరె లింగారెడ్డి, శంకర్‌నాయక్, కొండా వెంకన్న, మైనంపాటి శ్రీనివాసరెడ్డి, సతీష్, ఏపూరి వీరస్వామి, కవిత మహేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని రఘునాథపాలెం, కొత్తతండా, చౌటపల్లి, యాతవాకిళ్ల తదితర గ్రామాల్లో కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని శుక్రవారం ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, జెడ్పీటీసీ జగన్‌నాయక్, ఎంపీటీసీ లక్ష్మీభరత్ నాయక్, హాఫీజ్‌ఖాన్, పెద్దహసన్‌సాబ్, ఇస్మాయిల్, బడేసా, సైదా పాల్గొన్నారు.